# నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

## ములుగు
## జయశంకర్ భూపాలపల్లి

ఆదివారం 26 నవంబర్ 2023 | SUNDAY, NOVEMBER 26, 2023 | MULUGU JAYASHANKAR BHUPALPALLY | పేజీలు PAGES : 12




శాయంపేట మండలం కొప్పులలో ప్రజా ఆశీర్వాద యాత్ర సభకు హాజరైన ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు



# ఆ పాలనలో కాళరాత్రులే

### నాటి చీకటి రోజులు మళ్లీ రావద్దు

- కరెంటు లేని ఎవుసం చేయలేం
- రైతులను ఆగంజెయ్యాలని చూస్తున్నరు
- భూములను కాజేయాలని పన్నాగం పన్నుతున్నరు
- 'హస్తం' పార్టీపై రైతులు, ప్రజల మండిపాటు
- బీఆర్ఎస్ పాలనే బాగుందంటూ కితాబు
- కంటికిరెప్పలా కాపాడుకునే కేసీఆర్‌కే మద్దతు అంటూ స్పష్టం

- మధ్య పేజీలో

## కాంగ్రెస్‌ను నమ్మితే నిండా మునుగుడే

దేశాన్ని దాదాపు 60ఏండ్లు పాలించిన కాంగ్రెస్, అభివృద్ధి గురించి ఏనాడూ ఆలోచించలేదని, ముఖ్యంగా వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసిందని రైతులు, ప్రజలు స్పష్టం చేస్తున్నారు. అన్నేండ్లు పాలించిన ఆ పార్టీ దేశాన్ని వందేళ్లు వెనక్కి తీసుకుపోయిందని, ప్రజా సమస్యలు పట్టని కాంగ్రెస్‌ను ఎట్లా నమ్మేది అని ప్రశ్నిస్తున్నారు. కరెంటు, వ్యవసాయానికి నీళ్లపై సరైన ప్రణాళికలు లేక సాగులో మనదేశమే వెనుకబడి పోయిందని, బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాకే రైతులకు ప్రోత్సాహం లభించిందని చెబుతున్నారు. రైతులను, అన్నివర్గాల ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న కేసీఆర్‌కే తమ మద్దతు అంటూ స్పష్టం చేస్తున్నారు.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, నవంబర్ 25

# గులాబీ సైన్యం.. గెలుపే ధ్యేయం

- లోపలి పేజీల్లో

### ములుగు, భూపాలపల్లి నియోజకవర్గాల్లో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

- ప్రజా ఆశీర్వాదమే పరమావధిగా ముందుకు సాగుతున్న అభ్యర్థులు
- అందరికీ చేరువై మద్దతు కూడగడుతున్న గండ్ర,బడే
- గడపగడపకూ చేరుతున్న 'మ్యానిఫెస్టో'
- మూడు రోజులే ఉండడంతో ఊపందుకున్న ప్రచారం
- కారు గుర్తుకే ఓటు వేస్తామంటున్న మెజార్టీ జనం
- భూపాలపల్లి, గణపురం, శాయంపేట మండలంలో వెంకట రమణారెడ్డి విస్తృత పర్యటన
- ములుగు జిల్లా కేంద్రంలో నాగజ్యోతి, మహాముత్తారంలో పుట్ట మధూకర్ ఇంటింటా ప్రచారం

బీఆర్ఎస్ కోసం ఊరూవాడ ఏకమవుతున్నది. ఎన్నికల్లో గులాబీ పార్టీ గెలుపు లక్ష్యంగా అభ్యర్థులకు మద్దతుగా ప్రజలు తరలివస్తున్నరు. క్షేత్రస్థాయికి వెళ్లిన అభ్యర్థులకు అన్ని వర్గాల నుంచి ఆశీర్వాదం లభిస్తుండడంతో వారిలో గెలుపు ధీమా రెట్టింపు అవుతున్నది. ఇంకా మూడు రోజులే ఉండడంతో అభ్యర్థులు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. శనివారం కేటీకే 5 ఇంక్లైన్, గణపురం కేటీపీపీ, శాయంపేట మండలంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావుతో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి ప్రచారం నిర్వహించారు. ప్రతి కార్మికుడిని, ప్రజలను కలుస్తూ చేసిన పనులు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. అలాగే ములుగు జిల్లా కేంద్రంలో అభ్యర్థి బడే నాగజ్యోతి , మహాముత్తారం మండలంలో మంథని అభ్యర్థి పుట్ట మధు ఇంటింటా 'అభివృద్ధి' మంత్రం జపిస్తూ.. బీఆర్ఎస్ సరికొత్త మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తూ ముందుకు సాగారు.

-జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ)/ గణపురం/ ములుగు రూరల్



కేటీకే 5 ఇంక్లైన్‌లో కార్మికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర

## కార్మికులకు అండగా కేసీఆర్

- వారసత్వ ఉద్యోగాలను పునరుద్ధరించారు
- కోలిండియాలో లేని హక్కులు సాధించారు
- వర్షం వల్ల నిన్న సభలో పూర్తిగా మాట్లాడలేకపోయారు
- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- కేటీకే 5 ఇంక్లైన్, గణపురం కేటీపీపీలో ప్రచారం

12



ములుగులో కూరగాయల వ్యాపారికి దండం పెట్టి ఓటు అభ్యర్థిస్తున్న బడే నాగజ్యోతి

## అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

- సారును, కారును గుర్తుంచుకోవాలి
- తల్లిదండ్రులు లేని నాకు కేసీఆర్ ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చిండు
- ఓటు వేసి ఆశీర్వదించండి
- ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి
- పట్టణంలో ఇంటింటి ప్రచారం
- దండం పెట్టి ఓట్ల అభ్యర్థన

12

## బీసీ బిడ్డను ఆశీర్వదించండి

- కాంగ్రెస్ అభ్యర్థి నాపై కుట్ర చేస్తున్నడు
- నాకు సేవచేసే భాగ్యం కల్పించండి
- మంథని అభ్యర్థి పుట్ట మధూకర్

12లో



మహాముత్తారం మండలం మహబూబ్ పల్లిలో మాట్లాడుతున్న పుట్ట మధూకర్